క్లుప్తంగా

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



వాకతిప్పలో సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప పద్మశాలి రామాలయం వద్ద గురువారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రవితేజశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రతాలను ప్రారంభించారు. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారి దర్శించుకుని వ్రతాలు ఆచరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

వృద్ధులు, విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



పాత ఇసుకపల్లిలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

కొత్తపల్లి: మండలంలోని పాత ఇసుకపల్లిలో వృద్ధులు, ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. గొర్ల వెంకట్రావు, మంగయ్యమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులు, విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గొర్ల పెద్దిరాజు మాట్లాడుతూ ట్రస్ట్ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 80 మంది వృద్ధులు, విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతపల్లి మూలారెడ్డి, యరకం వెంకట సుబ్బిరెడ్డి, పెనుమల్లు సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు కవితానిధి పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న శ్రీనివాస్

పెద్దాపురం: సాహితి స్రవంతి సభ్యుడు పూడి శ్రీనివాసరావును విశాఖలోని శ్రీశివానంద చారిటబుల్ ట్రస్ట్ గురువారం 'కవితానిధి' పురస్కారంతో సత్కరించింది. ఏలేశ్వరం మండలం యర్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సూర్య కళాశాల అధినేత కేవీ రమణ, జగ్గంపేట రుచి ఫుడ్స్ అధినేత నాగేంద్ర చౌదరి ఆయనకు ఆ పురస్కారాన్ని అందజేశారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు జోస్యుల కృష్ణబాబు గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం, వంగలపూడి శివకృష్ణ, పీఎస్ఎం నాయకులు తదితరులు అభినందించారు.

గురుస్వామికి ఘన సత్కారం



అయ్యప్ప గురుస్వామిని సత్కరించిన శిష్యులు

సామర్లకోట: మండల పరిధిలోని పీబీ దేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఉపాధ్యక్షుడు ఆచంట సత్యనారాయణను అయ్యప్ప భక్తులు ఘనంగా సత్కరించారు. గత 36 ఏళ్లుగా స్వాములకు మాలాధారణ చేయిస్తుండడంతో పాటు, శబరిమలకు తీసుకువెళ్లి జాగ్రత్తగా తీసుకువస్తుండడంతో గురువారం ఆయనను వారు సత్కరించారు. కార్యక్రమంలో డేగల శ్రీనివాసు, మంవల్లి వేణుగోపాలకృష్ణ, పేపకాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయిని పద్మజకు అవార్డు



కొత్తపల్లి: మండంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యాళ్ల పద్మజ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ 2024 అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని గురువారం ఆమె విలేకర్లకు తెలిపారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ ఉపాధ్యాయ వృత్తిలో తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ బొడ్డపాటి దాసుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 10న కాకినాడలో జరిగే వేడుకల్లో ఆమె అవార్డు అందుకోనున్నారు. అవార్డుకు ఎంపికైన పద్మజను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

సొంత భవనమున్నా సమస్యలే

- పరాయి పంచన తహసీల్దార్ కార్యాలయం
- చుట్టూ పెరిగిన పొదలతో సిబ్బంది ఆందోళన
- అనాలోచిత నిర్ణయాలతో నిర్వహణ సతమతం



అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన పాత తహసీల్దార్ కార్యాలయం



పాత తహసీల్దార్ కార్యాలయంలో నిరుపయోగంగా జనరేటర్

సామర్లకోట: మండల తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం ఉన్నప్పటికీ నిరుపయోగంగా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కార్యాలయం గేటుకు తాళం లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా తయారైంది. తహసీల్దార్ కార్యాలయం సత్యనారాయణపురంలో అద్దె భవనంలో ఉండటంతో 1996లో పాత పోలీసు స్టేషన్ సమీపంలో నూతన భవనం నిర్మించి ప్రారంభించారు. సుమారు 20 ఏళ్ల పాటు ఇందులో కార్యకలాపాలు సాగిన తరువాత ఇరుకుగా ఉందన్న నెపంతో 2016లో ఎంపీడీఓ కార్యాలయానికి మరమ్మతులు చేయించి అందులోకి తహసీల్దార్ కార్యాలయాన్ని తరలించారు.

గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ రావడంతో ఖాళీగా ఉన్న పాత తహసీల్దార్ కార్యాలయంలో 5వ సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో వర్షాలు పడితే నీరు కారి రికార్డులు పాడైపోతున్నాయి. దీంతో గతంలో నిర్వహించిన భవనంలోకి కార్యాలయాన్ని తరలించాలని ఎన్నికల ముందు వరకు ఉన్న తహసీల్దార్ ఎస్ఎల్వీ కుమారి మున్సిపల్ అధికారులకు సూచించారు. అప్పటికే అక్కడి సచివాలయాన్ని ఖాళీ చేయడంతో ఆ భవనం ఖాళీగానే ఉంది. అక్కడ ఉన్న ఖాళీ స్థలాన్ని సైతం వినియోగించుకుంటే ఇరుకు సమస్య తీరుతుందని సిబ్బంది సూచిస్తున్నారు. పాత తహసీల్దార్ కార్యాలయంలో సుమారు 20 ఏళ్ల జనరేటర్ నిరూపయోగంగా ఉన్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.



శిథిలమైన భవనంలో తహసీల్దార్ కార్యాలయం



తహసీల్దార్ కార్యాలయం చుట్టూ పెరిగిపోయిన తుప్పలు

భవనాన్ని అప్పగించాలని సూచించాం...



ప్రస్తుతం ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. తరుచూ ఈ మేరకు పత్రికలలో కథనాలు ప్రచురితం కావడంతో తహసీల్దార్ కార్యాలయం ఖాళీ చేసి మండల పరిషత్‌కు అప్పగించాలని తహసీల్దార్‌కు సూచించాం. ఖాళీ చేయక పోతే నెలకు రూ.20 వేలు అద్దె చెల్లించాలని తీర్మానం చేసి తహసీల్దార్‌కు పంపాము. తహసీల్దార్ కార్యాలయం చుట్టు తుప్పలు పెరిగి పొయినా తొలగించడానికి శ్రద్ధ చూపడం లేదు.

– బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీపీ, సామర్లకోట

సాధ్యమైనంత త్వరగా మారుస్తాం..



ప్రస్తుతం ఉన్న కార్యాలయం శిథిలావస్థలో ఉంది. గతంలో కార్యాలయం ఎందుకు మార్చారో తెలుసుకొంటాం. నూతన భవనం కోసం స్థలం సర్వే చేశాం. ప్రస్తుత కార్యాలయం చుట్టు ఉన్న తుప్పలు తొలగిస్తాం. జనరేటర్‌ను పరిశీలిస్తాం. రూ.20 వేలు అద్దె చెల్లించే స్థితి ఉంటే మంచి భవనాన్ని అద్దెకు తీసుకొంటాం.

– కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు

పెద్దాపురం: పట్టణ ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ దైవకుమార్, వ్యవసాయ శాఖాధికారి సంజయ్‌కుమార్ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ఎరువుల దుకాణాలపై గురువారం ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా దుకాణదారులు ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఫామ్ ఎస్‌లో స్టాక్ రిజిస్టర్, ఫామ్ ఎంలో బిల్లు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అనంతరం కాకర్ల బాబూరావు, తాళ్లూరి సూర్యనారాయణ అండ్ సన్స్ , డివి సూర్యనారాయణ అండ్ సన్స్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో పీకేవీ లక్ష్మి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర బాలికలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఆర్డీఓ శ్రీరమణి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరమణి

సామర్లకోట: కిశోర బాలికలపై తల్లిదండ్రులతో పాటు సమాజం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆర్డీఓ కె.శ్రీరమణి అన్నారు. కిశోరి వికాసంపై మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణలో ఆమె పాల్గొన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ కొండా ప్రవీణ అధ్యక్షతన సాగిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలికల పట్ల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. వారికోసం రూపొందించిన పథకాల అమలుపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. బాలికల వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రత, మహిళల సంరక్షణ చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం, బాలల హక్కులు 100 శాతం అమలయ్యేలా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ మేరకు కిశోరి వికాసం అవగాహన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బాలికలు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర బాలల హకుల పరిరక్షణ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ బాలబాలికల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు.

జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ పీడీ ప్రవీణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ మండలాల్లోని పలు శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. బాలికలు ఎటువంటి సమస్య, లేదా ఆపదలో ఉన్నా 1098, 112 టోల్ ఫ్రీ నెంబర్లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట్రావు, పడాల చారిటబుల్ ట్రస్టు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పడాల సూర్యప్రసాద్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి కొండలరావు, సీఐ అంకబాబు, మెప్మా, పంచాయతీరాజ్, ఐసీడీఎస్, విద్య, వైద్యశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

30న కాపు కార్తిక వన సమారాధన

సామర్లకోట: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీన స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో కాపు ఆత్మీయ వన సమారాధన నిర్వహిస్తున్నట్టు కాపు ఆత్మీయ సంఘ ప్రతినిధులు తెలిపారు. కాపు ప్రతినిధులు ఇచ్చిన విరాళాలతో వన సమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దవులూరి దొరబాబు రూ.1,10,000, నిమ్మకాయల చినరాజప్ప రూ.లక్ష, తుమ్మల బాబు రూ.50 వేలు, గొరకపూడి చిన్నయ్యదొర రూ.25 వేలు, మాగపాటి నామాలరావు రూ.25 వేలు చొప్పున విరాళాలు ఇచ్చారని, అలాగే రూ.15 వేల నుంచి రూ.100 వరకు ఇచ్చిన దాతలు ఉన్నారని సంఘ ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు రూ.7,34,299 వచ్చాయని, వస్తు రూపంలో పడాల సంజీవ్‌కుమార్ వన సమారాధనకు అవసరమయ్యే బియ్యం, దేశెట్టి చిన్నా 40 కేజీల మినపగుళ్లు, పోలినాటి ప్రకాష్ స్వీట్, వేమిశెట్టి ఆదినారాయణ 100 లీటర్ల పెరుగు, సాయిప్రియ పచ్చళ్ల సంస్థ 40 కిలోల పచ్చళ్లు విరాళంగా అందజేసినట్టు తెలిపారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



గొల్లప్రోలులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామకృష్ణ

పిఠాపురం: డిజిటల్ అరెస్టు అనేదే లేదు, ఎవరు చెప్పినా నమ్మకండి అంటూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు గొల్లప్రోలు పోలీసులు. రోజు రోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా గురువారం గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైం ఎలా చేస్తారు ? ఎలా ఇరుక్కుంటారు ? ఏవిధంగా ట్రాప్ చేస్తారు అనే విషయాలపై వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధార్ కేంద్రం

సామర్లకోట: విద్యార్థులకు ఆపార్ కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా ఆధార్ కార్డులలో సవరణల కోసం ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు కౌంటర్లతో పాటు, స్థానిక అయోధ్యరామపురంలోని బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఒక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా హెచ్‌ఎంలు చూడాలని ఆమె కోరారు.

రీ సర్వే అభ్యంతరాలపై సత్వర చర్యలు

కాకినాడ సిటీ: రెవెన్యూ అంశాల్లో రీ సర్వేకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించిన నేపథ్యంలో వచ్చిన రీ సర్వే అభ్యంతర దరఖాస్తులపై నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సాతులూరి మల్లిబాబు తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కాకినాడ రెవెన్యూ డివిజనల్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలు, తెగల కేసులకు సంబంధించి ధ్రువపత్రం మంజూరు, ప్రభుత్వ సహా ప్రతిపాదనలు తక్షణం పంపించాలన్నారు. హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాద కేసులలో మరణించిన బాధిత కుటుంబాలకు సత్వర ఆర్థిక సహాయ అందించే ప్రతిపాదనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, పీజీఆర్ఎస్ పిటిషన్లపై సమగ్ర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో పరిపాలనాధికారి జీఆర్ ఠాగూర్, తహసీల్దార్లు త్రినాథరావు, సీతాపతి, జితేంద్ర, గోపాలకృష్ణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ వేగవంతం చేయండి



మండల స్థాయి అధికారుల సమీక్షలో డీఎల్‌డీఓ

సామర్లకోట: జియో ట్యాగింగ్ వేగవంతం చేయాలని డీఎల్‌డీఓ పి. వాసుదేవరావు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్, విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు సంబంధించి ఆయా నిర్మాణాలపై జియో ట్యాగింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సూచించారు. విద్యార్థుల అపార్ నమోదులో సమస్యలపై ఎంఈఓ 2 పి.పుల్లయ్యను వివరాలు అడిగారు. ఆధార్‌లో ఒక రకంగాను, స్కూల్ రికార్డులలో ఒక రకంగా వివరాలు ఉండటంతో వాటి సవరణకు సమయం పడుతోందని ఎంఈఓ వివరించారు. ఆపార్ వేగంవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. హిమామహేశ్వరి, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన



లక్ష బిల్వార్చన అనంతరం అలంకరణలో స్వామివారు



పంచారామ క్షేత్రంలో ఆకట్టుకున్న జ్యోతిర్లింగం

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రమైన బాలా త్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం లక్ష బిల్వార్చన చేశారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

ఆకట్టుకున్న జ్యోతిర్లింగాలు

స్థానిక పంచారామ క్షేత్రంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగార్చన అలకరించింది. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో తెల్లవారు జామున గోపూజతో కుమార రామభీమేశ్వరస్వామికి అభిషేకాలు, పూజలు, అమ్మవారు బాలాత్రిపుర సుందరిదేవికి కుంకుమ పూజలు చేశారు. తెల్లవారు జామున రాత్రి ఆలయంలోని ధ్వజస్తంభం, రావి చెట్టు, జమ్మిచెట్టు, మారేడు చెట్టు, కాలభైరవ స్వామి ఆలయం, తులసిచెట్టు వద్ద కార్తిక దీపాలు వెలిగించారు. ఆలయంలో లక్ష పత్రి పూజలు చేసుకున్న భక్తులకు రాత్రి జ్యోతిర్లింగార్చన ఏర్పాటు చేశారు. పూజల అనంతరం జ్యోతిర్లింగార్చనలో దీపాలు వెలిగించారు. ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్‌శర్మ, సన్నిధిరాజు అంజిబాబు, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్ పూజాదికాలు నిర్వహించారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55